సాక్షి
విజయనగరం
ఆదివారం । 18 । ఫిబ్రవరి । 2024



గిరిపుత్రులకు ఉపాధి భరోసా
గిరిజన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోంది. -8లో



గిరిజన ప్రాంతాల సమస్యలపై చర్చించాం.. -8లో
గిరిజన సమస్యలను ఎస్టీ శాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంతీలాల్ దండే దృష్టికి తీసుకెళ్లినట్టు డీవీజీ శంకరరావు తెలిపారు.



49 మంది ఉపాధ్యాయులకు పదోన్నతి -8లో
పార్వతీపురం ఐటీడీఏ కార్యాలయంలో 49 మంది ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పిస్తూ శనివారం ధ్రువపత్రాలు అందజేశారు.

న్యూస్‌రీల్

రబీలో 96వేల ఎకరాలకు ఈ-పంట నమోదు

- జిల్లా వ్యవసాయ అధికారి తారకరామారావు

విజయనగరం ఫోర్ట్: రబీ సీజన్‌కు సంబంధించి 1,72,000 ఎకరాల సాధారణ విస్తీర్ణానికి ఇప్పటి వరకు 96 వేల ఎకరాలకు ఈ-పంట నమోదు జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి వి.తారకరామారావు తెలిపారు. 55,756 మంది రైతులు ఈ-పంట నమోదు చేసుకోగా 43,991 మంది ఈకేవైసీ చేయించుకున్నార న్నారు. మరో 11,765 మంది ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉందని తెలిపారు. ఈకేవైసీ చేయించుకునే రైతులకు విపత్తుల సమయంలో ప్రభుత్వ రాయితీలు, పంట బీమా, నష్టపరిహారం వంటివి అందుతాయన్నారు. ఈ-పంట నమోదుకు 19వ తేదీ వరకు, ఈకేవైసీకి ఈ నెల 23వ తేదీవరకు గడువు ఉందన్నారు.

మంత్రి బొత్స జిల్లా పర్యటన రేపు

విజయనగరం అర్బన్: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఈ నెల 19న జిల్లాకు రానున్నారు. ఆ రోజు మధ్యాహ్నం 3 గంటలకు చీపురుపల్లి చేరుకొని ఎంపీడీఓ కార్యాలయం వద్ద గొర్రెల కాపరులకు అవసరమైన పరికరాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 4.20 గంటలకు రాజాం చేరుకొని పట్టణ పీహెచ్‌సీ, సబ్‌ట్రెజరీ, ఆర్టీసీ కాంప్లెక్స్ భవనాలను ప్రారంభిస్తారు. సాయంత్రం విజయనగరంలోని తన నివాసానికి చేరుకుంటారు.

పైడితల్లి ఆలయ ఈఓగా డీవీవీ ప్రసాద్



విజయనగరం టౌన్: ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి పైడితల్లి అమ్మవారి ఆలయ కార్యనిర్వహణాధికారిగా డీవీవీ.ప్రసాద్‌ను నియమిస్తూ రాష్ట్ర దేవదాయశాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ఇక్కడ ఈఓగా పనిచేసిన కె.ఎల్.సుధారాణి అనకాపల్లి నూకాంబిక అమ్మవారు ఆలయ ఈఓగా బదిలీ అయ్యారు. రామతీర్థం, మాన్సాస్ ఈఓగా పనిచేసిన ప్రసాద్ సోమవారం అమ్మవారి ఆలయ ఈఓగా బాధ్యతలు స్వీకరించారు.

పారదర్శకంగా ప్రిన్సిపాల్ పోస్టుల పదోన్నతి

- ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ

విజయనగరం అర్బన్: ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ పోస్టుల ఖాళీలను పదోన్నతుల ద్వారా ప్రభుత్వం భర్తీ చేస్తున్న విధానం పారదర్శకంగా ఉందని ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ (ఏపీ జీజేఎల్ఏ) జిల్లా కమిటీ ప్రకటించింది. ఇటీవల కొన్ని పత్రికల్లో ప్రిన్సిపాల్ పదోన్నతుల విధానంపై వచ్చిన వ్యతిరేక కథనాలు పూర్తిగా అవాస్తవమని ఆ సంఘ అధ్యక్షుడు డాక్టర్ ఎం.హనుమంతురావు శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్ విద్యలోని జీజేఎల్ఏ, డీఆర్‌జీజేఎల్ఏ సంఘాలు, ఎస్సీ, ఎస్టీ ప్రిన్సిపాల్స్ మొదలైన సంఘాలన్నీ ఖండిస్తున్నామన్నారు.



నాడు: ఇది రాజాం మున్సిపల్ కార్యాలయ వాణిజ్య సముదాయం. ఆర్టీసీ కాంప్లెక్స్ లేకపోవడంతో కొన్నేళ్లుగా ఇక్కడే బస్సులను నిలుపుతున్నారు. 2017 జనవరి నెలలో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమానికి రాజాం వచ్చినప్పుడు ఆ పక్కనే బహిరంగ సభ కూడా నిర్వహించారు. ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించారు. ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేస్తాం, రాజాం ప్రధాన రహదారిని విస్తరిస్తాం, రింగ్‌రోడ్డు వేసి రాజాం పట్టణాన్ని సుందరంగా మార్చేస్తానని హామీలు ఇచ్చారు. తర్వాత వాటి ఊసే తేలేదు.



నేడు: రాజాంలో కొత్తగా నిర్మించిన ఆర్టీసీ కాంప్లెక్స్. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.1.80 కోట్ల నిధులతో కేవలం మూడు నెలల వ్యవధిలోనే దీన్ని సాకారం చేసింది. హామీ ఏదీ ఇవ్వకపోయినా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాజాం ప్రజల కలను నెరవేర్చారు. ఇటు విజయనగరం, అటు పార్వతీపురం మన్యం జిల్లాకు వాణిజ్య కేంద్రమైన దృష్ట్యా దీని ప్రాధాన్యానికి తగ్గట్టుగానే మౌలిక వసతులు కల్పించారు. ఈ నెల 19వ తేదీన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా ప్రారంభించడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

నెరవేరిన కల

- మూడు నెలల వ్యవధిలోనే రాజాం ఆర్టీసీ బస్సు కాంప్లెక్స్ నిర్మాణం
- హామీ ఇవ్వకుండానే ప్రయాణికులకు నదుపాయం కల్పించిన సీఎం జగన్
- విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల వ్యాపార కేంద్రానికి సౌకర్యం
- రూ.1.80 కోట్ల నిధులతో నిర్మాణం
- 19న ప్రారంభానికి సిద్ధం

రాజాం కొత్త బస్సు కాంప్లెక్స్‌లో సౌకర్యాలిలా...

- పది బస్సులు ఒకేసారి ఆగేలా కాంప్లెక్స్ రెండు వైపులా స్టేయింగ్ స్టాండ్ ఏర్పాటు
- ప్రయాణికులకు తాగునీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక వసతులు కల్పన
- అందుబాటులో రిజర్వేషన్ కౌంటర్లు
- బస్సులు రాకపోకలకు వీలుగా ఇన్ గేట్, అవుట్ గేట్

సాక్షి ప్రతినిధి, విజయనగరం: పారిశ్రామిక, వాణిజ్య కేంద్రంగా రాజాం ఎదిగినా అందుకు తగ్గట్లు మౌలిక వసతులు ఇటీవల వరకూ అంతంతమాత్రమే. ఈ ప్రాంత ప్రజల మద్దతుతోనే కిమిడి కళావెంకటరావు, కావలి ప్రతిభాభారతి తదితర టీడీపీ నాయకులు సుదీర్ఘకాలం ఉన్నత పదవులు అనుభవించినా రాజాం దుస్థితి మాత్రం మారలేదు. చివరకు 2017 జనవరి నెలలో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఇక్కడ 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమానికి వచ్చారు. రాజాం దశ దిశా మార్చేస్తానంటూ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించారు. కానీ నాడు ఇచ్చినా హామీలేవీ తర్వాత రెండేళ్ల పాటు అధికారంలో ఉన్నా నెరవేర్చలేదు. ఆయన శంకుస్థాపన చేసిన రాజాం ప్రధాన రహదారి విస్తరణ కూడా అర్ధంతరంగా ఆపేశారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాలను పడగొట్టేసి వ్యాపారులను రోడ్డెక్కించారు. మళ్లీ 2019 సంవత్సరంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చంద్రబాబు మరోసారి 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమానికి వచ్చారు. పాత హామీల గురించి ప్రజలు అడుగుతారేమోనని సభను గతంలో మాదిరిగా రాజాం మున్సిపల్ కాంప్లెక్స్ ఆవరణలో గాకుండా పాగిరి జెడ్పీ హైస్కూల్ ప్రాంతానికి మార్చేశారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే మార్పు...

ప్రతిపక్ష నాయకుడిగా వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తన ప్రజా సంకల్పయాత్రలో భాగంగా రాజాం ప్రధాన రహదారిపైనే బహిరంగ సభ నిర్వహించారు. ప్రజలేమీ చెప్పకపోయినా తన పాదయాత్రలో ఇక్కడి సమస్యలు గుర్తించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాజాం ప్రధాన రహదారి విస్తరణ పనులను మళ్లీ రోడ్డెక్కించారు. శ్రీకాకుళం రోడ్డులో హీరో షోరూం నుంచి బొబ్బిలి రోడ్డులో పైడితల్లి అమ్మవారి ఆలయం వరకూ విస్తరణ పనులను రూ.10 కోట్ల వ్యయంతో పూర్తి చేయించారు. గత టీడీపీ ప్రభుత్వం రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాలను కూల్చేసి రోడ్డున పడేసిన వ్యాపారులను కూడా జగన్‌మోహన్‌రెడ్డి ఆదుకున్నారు. రూ. 80 కోట్లు మేర నష్టపరిహారం అందించారు. రెండో విడతలో బొబ్బిలి జంక్షన్ నుంచి చీపురుపల్లి రోడ్డులో గాయత్రీ కాలనీ వరకూ, అంబేడ్కర్ జంక్షన్ నుంచి జీఎంఆర్ ఐటీ వరకూ రోడ్డు విస్తరణ నిమిత్తం రూ. 20 కోట్లు నిధులు మంజూరు చేశారు. ప్రస్తుతం ఈ పనులు చురుగ్గా జరుగుతున్నాయి.



విస్తరణ తర్వాత విశాలంగా మారిన రాజాం ప్రధాన రహదారి

అన్ని హంగులతో ఆర్టీసీ కాంప్లెక్స్...

ప్రతి రోజూ కొన్ని వేల మంది రాకపోకలు సాగించే రాజాం ప్రాధాన్యతకు తగ్గట్లుగా అన్ని హంగులతో ఆర్టీసీ కాంప్లెక్స్‌ను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సాకారం చేసింది. ఏపీఎస్ ఆర్‌టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన నేపథ్యంలో దాదాపు 2.5 ఎకరాల మున్సిపల్ స్థలం ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మాణానికి కేటాయించింది. ఈ స్థలంలో శంకుస్థాపన చేసిన తర్వాత కేవలం మూడు నెలల వ్యవధిలోనే రూ.1.80 కోట్ల నిధులతో కొత్త కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి అయ్యింది. అన్ని మౌలిక వసతులతో ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలకు పారిశ్రామిక, వ్యాపార కేంద్రమైన రాజాంలో ప్రయాణికుల అవసరాన్ని ప్రభుత్వం నిర్మించిన ఆర్టీసీ కాంప్లెక్స్ ఎంతో ఉపయోగపడుతుందని ఆర్టీసీ రాజాం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.వెంకటరాజు చెప్పారు.

చాలా విశాలంగా ఉంది...



కొత్తగా నిర్మించిన ఆర్టీసీ కాంప్లెక్స్ విశాలంగా ఉంది. ఇన్‌గేట్, అవుట్ గేట్‌లు వద్ద రోడ్డు చాలా విస్తరించారు. గతంలో ఇక్కడ బయటకు వెళ్లే మార్గం చాలా ఇరుకుగా ఉండడం, దగ్గర్లో ఆలయాలు ఉండడం వల్ల బస్సు తీయడానికి డ్రైవర్లు అంతా ఇబ్బంది పడేవాళ్లం. ఇప్పుడిక ఆ సమస్యలు ఉండవు.

– ఉదయాన చంద్రినాయుడు, ఆర్టీసీ డ్రైవర్, పాలకొండ డిపో

అన్ని సౌకర్యాలు ఉన్నాయి



దుకాణాల సముదాయంలో పాత ఆర్టీసీ కాంప్లెక్స్ ఉండడంతో అంతా గందరగోళంగా ఉండేది. తాగడానికి మంచినీరు కాదు కదా మరే మౌలిక సౌకర్యాలు ఉండేవి కాదు. ఇప్పుడు కొత్త కాంప్లెక్స్‌ను చాలా విశాలంగా, చక్కగా, అన్ని మౌలిక సౌకర్యాలతో నిర్మించారు.

– కొల్లి మోహన్, రాజాం

అభివృద్ధే సీఎం జగన్ అజెండా



పార్టీలు, ప్రాంతాలు అనే బేధాలు లేకుండా అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాలు అభివృద్ధి చెందాలన్నదే సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి అజెండా. రాజాం పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేశారు. కొత్తగా నిర్మించిన ఆర్టీసీ కాంప్లెక్స్ రెండు జిల్లాల వారికి ఎంతో ఉపయోగం. రూ.30 కోట్లతో ప్రధాన రహదారిని విస్తరించారు. అన్ని వీధుల్లో సీసీ రోడ్లు, మౌలిక వసతులు కల్పించారు. గతంలో చంద్రబాబు సీఎం హోదాలో ఇక్కడికొచ్చి ప్రజలకు అనేక హామీలిచ్చి వెళ్లిపోయారే తప్ప ఏ ఒక్కటీ నెరవేర్చలేదు.

– డాక్టర్ తలే రాజేష్, వైఎస్సార్‌సీపీ రాజాం నియోజకవర్గ ఇన్‌చార్జి

ఘనంగా రామాలయ ప్రారంభోత్సవం





రామాలయ ప్రారంభోత్సవంలో పూజలు చేస్తున్న భక్తులు, పూర్ణకలశాలతో మహిళలు

వంగర: మండల పరిధి శ్రీహరిపురం ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో నూతనంగా నిర్మించిన రామాలయ ప్రారంభోత్సవం శనివారం వైభవంగా సాగింది. ప్రధాన అర్చకుడు ఆరవెల్లి శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో పూర్ణకలశాలతో ఊరేగింపు అనంతరం హోమం, పూజలు జరిపారు. జెడ్పీటీసీ సభ్యురాలు కరణం రాధమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కరణం సుదర్శనరావు, సర్పంచ్ శనపతి సత్యారావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వందలాదిమంది భక్తులు పూజలు చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఓట్ల లెక్కింపు కేంద్రాలకు భవనాల పరిశీలన

విజయనగరం అర్బన్: సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపుకోసం లెండి ఇంజినీరింగ్ కళాశాల, సెంచూరియన్ యూనివర్సిటీలో అవసరమైన భవనాలను కలెక్టర్ నాగలక్ష్మి శనివారం పరిశీలించారు. ప్రతీ అంతస్తును, భవనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా గదులు వైశాల్యాన్ని, వసతులను తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కేంద్రాలు, రిసెప్షన్ సెంటర్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పార్కింగ్ ఏర్పాట్లపై ఆరా తీశారు. భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఆయా కళాశాలల యాజమాన్య ప్రతినిధులతో చర్చించారు. పర్యటనలో జేసీ కె.కార్తీక్, డీఆర్‌ఓ ఎస్.డి.అనిత, ఆర్డీఓ ఎం.వి. సూర్యకళ, డెంకాడ తహసీల్దార్ జె.రామారావు, విజయనగరం తహసీల్దార్ పి.వి.రత్నం, లెండి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి.రమణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హరిబాబు, సెంచూరియన్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పి.పల్లవి, డిప్యూటీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సెంచూరియన్ యూనివర్సిటీలో అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి, జేసీ కె.కార్తీక్

మనది చేతల ప్రభుత్వం



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

- జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు
- బొద్దాంలో రూ.1.74 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రారంభం

రాజాం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని, టీడీపీ మాదిరిగా హామీలు ఇచ్చి గాలికి వదిలేసిన ప్రభుత్వం కాదని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మండలంలో రూ.1.32 కోట్లతో ఏర్పాటుచేసిన జల్‌జీవన్ మిషన్ ఇంటి కుళాయిలు, రూ.10.30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, రూ.12 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్ర భవనాలు, రూ.20 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్ నూతన భవనాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే టీడీపీ నేతలు ఉత్తుత్తి హామీలతో ప్రజలను మోసం చేసేందుకు చూస్తారన్నారు. గతంలో అధికారంలో ఉన్న సమయంలో చంద్రబాబు, అతని కార్యకర్తలు, కార్పొరేటర్లే బాగుపడ్డారని, సామాన్య ప్రజలను అణగదొక్కారన్నారు. బొద్దాం గ్రామ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఇక్కడ ఎమ్మెల్యేగా నిలబడుతున్న డాక్టర్ తలే రాజేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

- ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ మాట్లాడుతూ రాజాం నియోజకవర్గంలో బొద్దాం గ్రామస్తులు ఎల్లప్పుడూ వైఎస్సార్ కుటుంబం వెంటే ఉంటారన్నారు. దానికి ప్రతిఫలంగా గ్రామాభివృద్ధికి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృషిచేసిందన్నారు.
- వైఎస్సార్ సీపీ రాజాం నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ తలే రాజేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తూ డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్యం ఖర్చును రూ.5లక్షల నుంచి రూ. 25 లక్షలకు పెంచారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రూరల్ కన్వీనర్ లావేటి రాజగోపాలనాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు బి.నర్సింహులు, వైస్ ఎంపీపీలు నక్క వర్షిణి, వై.వెంకటేష్, సర్పంచ్ నక్క తవిటమ్మ, నాయకులు ఎస్.రాజు, శ్రీను, వి. చిన్నంనాయుడు, పి.లక్ష్మణరావు, శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ రాజేష్, ఏఈ జగన్‌మోహనరావు పాల్గొన్నారు.

ముగిసిన స్టెప్‌కాన్ జాతీయ సదస్సు



సర్టిఫికెట్లు అందుకుంటున్న స్టెప్‌కాన్ విజేతలు



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ఎన్ఎస్‌టీఎల్ డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వర్గీస్

రాజాం సిటీ: రాజాం జీఎంఆర్ ఐటీలో గత రెండు రోజులుగా నిర్వహించిన స్టెప్‌కాన్-2024 జాతీయ సదస్సు శనివారంతో ముగిసింది. సదస్సుకు హాజరైన విశాఖపట్నానికి చెందిన నేవల్ సైన్స్ అండ్ టెక్నలాజికల్ లేబొరేటరీ (ఎన్ఎస్‌టీఎల్) డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వర్గీస్ మాట్లాడుతూ ఇంజినీర్లు, విద్యావేత్తలు, పరిశోధకులు తమ వినూత్న ఆలోచనలను ప్రదర్శించేందుకు ఇదొక చక్కని వేదికగా పేర్కొన్నారు. అన్ని రంగాల్లో సాంకేతికత గతం కంటే పురోగమిస్తోందన్నారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చెప్పినట్టు కలలు కనడంతో పాటు వాటిని సాకారం చేసుకున్నప్పుడే గుర్తింపు వస్తుందని తెలిపారు. నేర్చుకోవాలన్న కుతూహలం ఉంటే జీవితంలో ఏ క్షణాన్నైనా వినియోగించుకోవచ్చన్నారు. ఈ మెగా ఈవెంట్‌లో ఐదు రాష్ట్రాల నుంచి 4వేల మంది విద్యార్థులు పాల్గొని వివిధ అంశాలు ప్రదర్శించారు. రెండు రోజులపాటు నిర్వహించిన స్టెప్‌కాన్-2024 సదస్సులో దేశంలోని ఐదు రాష్ట్రాలకు చెందిన వివిధ కళాశాలల నుంచి 4 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. 281 మంది సాంకేతిక పత్రాలు సమర్పించగా 652 మంది విద్యార్థులు అధునాతన సాంకేతిక వర్క్‌షాప్‌లో, 91 మంది ప్రాజెక్టు ఎగ్జిబిషన్ పోటీల్లోను, 81 మంది స్టార్ట్ ఆఫ్ ఐడియాస్ పోటీలో పాల్గొన్నారని ప్రిన్సిపాల్ డాక్టర్ సీఎల్‌వీఆర్‌ఎస్‌వీ ప్రసాద్ తెలిపారు. సదస్సులో విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తిరుపతికి చెందిన ఐఐటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రోషన్ శ్రీవాస్తవ్, జీఎంఆర్ వీఎఫ్ సీఈఓ ఎల్.ఎం.లక్ష్మణమూర్తి, డాక్టర్ జె.గిరీష్, తదితరులు పాల్గొన్నారు.



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

విజయనగరం జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 8922255891 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెట్ ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ మీకు కావలసిన ఇసుక క్వాంటిటీని నేరుగా ఇసుక రీచ్ వద్ద తగినంత అమౌంట్ చెల్లించి పొందగలరు.
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
రాజాం	రూ. 580/-	నెల్లిమర్ల	రూ. 975/-
బొబ్బిలి	రూ.1,075/-	విజయనగరం	రూ. 810/-
చీపురుపల్లి	రూ. 890/-	శృంగవరపుకోట	రూ.1,130/-
గజపతి నగరం	రూ. 815/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 93981 89034

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

18-02-2024

క్లుప్తంగా

గిరిజన ప్రాంతాల సమస్యలపై చర్చించాం..

• ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావు



గిరిజన సమస్యలపై చర్చిస్తున్న ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ శంకరరావు, ఆ శాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంతీలాల్ దండే

విజయనగరం అర్బన్: రాష్ట్ర పర్యటనలో భాగంగా తన దృష్టికి వచ్చిన వివిధ గిరిజన ప్రాంతాల సమస్యలను ఎస్టీ శాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంతీలాల్ దండే దృష్టికి తీసుకువెళ్లానని ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావు శనివారం తెలిపారు. ఈ మేరకు విజయవాడలో ఆయనను కలసి, సంబంధిత సమస్యలపై చర్చించామన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఉద్యోగ నియామకాల వల్ల గిరిజన సంక్షేమ పాఠశాలలు, ఏకలవ్య గురుకులాల్లో పనిచేస్తున్న సీఆర్‌టీ పోస్టులు తొలగిస్తారేమోనన్న ఆందోళనను తెలియజేశానన్నారు. గురుకులాల్లో పదోన్నతులు, రెగ్యులరైజేషన్ వినతులు, బొర్రా, అరకు ప్రాంతాల్లో పర్యాటక రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల విజ్ఞాపనలు తదితర అంశాలపై చర్చించామన్నారు. బొర్రా పంచాయతీకి టూరిజం శాఖ నుంచి వాటా నిధులు రాకపోవడం, ప్రైవేటు సంస్థల ద్వారా అడ్వెంచర్ పార్కుల ఏర్పాటుతో పర్యావరణానికి, స్థానిక గిరిజనులకు, వారి హక్కులకు కలుగుతున్న నష్టంపై వారి ఆందోళన, అటవీహక్కుల అంశాలు వంటివి చర్చకు వచ్చాయన్నారు.

49 మంది ఉపాధ్యాయులకు పదోన్నతి



ఐటీడీఏ పీవో విష్ణుచరణ్‌తో పదోన్నతి పత్రాలు అందుకున్న ఉపాధ్యాయులు

పార్వతీపురంటౌన్: స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో మొత్తం 49 మంది ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పిస్తూ శనివారం ధ్రువపత్రాలు అందజేశారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఎస్‌జీటీ(సెకండరీ గ్రేడ్ టీచర్స్)లతో పాటు అదే స్థాయి కేటగిరీ ఉపాధ్యాయులకు ఎస్ఏ(స్కూల్ అసిస్టెంట్)లుగా పదోన్నతి కల్పించినట్లు ఐటీడీఏ పీవో సి.విష్ణుచరణ్ తెలిపారు. కార్యక్రమంలో రుక్మాందయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.


అంతర్జాతీయ సదస్సుకు 'సబల' సరస్వతి



సరస్వతి

కొత్తవలస: కెన్యా దేశంలో ఈ నెల 18 నుంచి 24వ తేదీ వరకు ఆగ్రో ఎకాలజీ లీడర్‌షిప్ అకాడమీ ఆధ్వర్యంలో జరగనున్న అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌కు కొత్తవలస మండలానికి చెందిన సబల సంస్థ కార్యదర్శి కె.సరస్వతి ఎంపికైనట్లు ఆహ్వానం అందింది. ఈ మేరకు శనివారం ఆమె మాట్లాడుతూ, 25 సంవత్సరాలుగా పర్యావరణ, సుస్థిర అభివృద్ధి, జీవవైవిధ్యంతో కూడిన వ్యవసాయం చేసినందుకు గాను తాను ఎంపికైనట్లు చెప్పింది. భారతదేశం నుంచి ఏడుగురికి ఆహ్వానం అందగా అందులో ఆంధ్రప్రదేశ్ నుంచి తనకు అవకాశం లభించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు.

రైల్వేస్టేషన్ రోడ్డులో చోరీ



ఇంట్లో చిందరవందరగా పడిఉన్న వస్తువులు

శృంగవరపుకోట: స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న బీఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగి రేపాక సన్యాసి శెట్టి ఇంట్లో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. ఈ ఘటనకు సంబంధించి, వివరాలిలా ఉన్నాయి.. చెన్నైలో ఉంటున్న కొడుకు, కోడలిని చూసేందుకు సన్యాసి శెట్టి శుక్రవారం సాయంత్రం ఇంటికి తాళం వేసి, వెళ్లారు. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో అదే ఇంట్లోకి దొంగలు చొరబడి ఇంట్లో ఉన్న వస్తువులన్నీ దోచుకుపోయారు. ఈ ఘటనపై సీఐ మురళి మాట్లాడుతూ బాధితుడి నుంచి సమాచారం వచ్చిందని, పలు వస్తువులు పోయాయని ఆయన తమకు ఫోన్‌లో సమాచారం ఇచ్చారని, అయితే కొన్ని వస్తువులు ఉన్నట్లు గుర్తించామన్నారు. బాధితుడు ఇక్కడికి వచ్చి, ఏయే వస్తువులు పోయాయో చెప్పేంతవరకు తాము ఏ వస్తువులు, ఎంత మేర దోచుకువెళ్లారన్న విషయ నిర్ధారించలేమన్నారు. ఎవరైనా ఊరు వెళ్తే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, అలా అయితే ఆ ప్రాంతంలో నిఘా ఉంచుతామన్నారు.

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
₹135	₹240	₹ 250

గిరిపుత్రులకు ఉపాధి భరోసా

• జిల్లాలో రెండు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల నిర్మాణం
• 50 సెంట్ల చొప్పున నిర్మాణాలకు కేటాయింపు
• రూ.4.65 కోట్ల నిధులతో ఒక్కో నిర్మాణం
• ప్రతీ యూనిట్ పరిధిలో 200 మందికి ఉపాధి అవకాశాలు
• చిరుధాన్యాల ఉత్పత్తుల తయారీతో గిరిజనులకు ఆర్థిక ఊతం
• నేటినుంచి నిర్మాణ పనులు ప్రారంభం



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్ విధానంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న కార్యక్రమానికి హాజరైన ఉన్నతాధికారులు



అట్టలిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణానికి కేటాయించిన స్థలం

పార్వతీపురంటౌన్: గిరిజన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోంది. పార్వతీపురం మన్యం జిల్లాలో గిరిజన ప్రాంతం ఎక్కువగా ఉండడంతో వారికి ఎలాగైనా ఆర్థిక భరోసానివ్వాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల(చిరుధాన్యాల ఉత్పత్తుల తయారీ యూనిట్లు) నిర్మాణానికి చర్యలు చేపట్టింది. జిల్లాలో రెండు చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ఆయా నిర్మాణాలకు పార్వతీపురం మండలంలోని చందలంగి, పాలకొండ మండలంలోని అట్టలి గ్రామంలో 50 సెంట్ల చొప్పున భూమి కేటాయించారు. ఒక్కో యూనిట్‌ను రూ.4.65 కోట్లతో నిర్మిస్తుండగా, మొత్తం రూ.9.30 కోట్ల నిధులతో యూనిట్లు ఏర్పాటు కానున్నాయి. ఈ నెల 18వ తేదీ నుంచే ఈ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల నిర్మాణం ప్రారంభం కానుంది.

రైతులకు లాభం చేకూరేలా..

నెల్లూరుకు చెందిన అజయ్ బాబు ఇండస్ట్రీస్ వారు ఈ మిల్లెట్స్ యూనిట్లను నెలకొల్పనున్నారు. రైతులందరికీ మంచి లాభాలు వచ్చేలా చిరుధాన్యాలను ఈ యూనిట్లు కొనుగోలు చేస్తాయి. మిల్లెట్ పౌడర్, మిల్లెట్ మాల్ట్, మిల్లెట్ ముద్దలు, మిల్లెట్ బిస్కెట్లు, మిల్లెట్ జావా, మిల్లెట్ ఇడ్లీ, మిల్లెట్ దోసలు వేసే పౌడర్ తదితర పదార్థాల తయారీకి అనువైనవి ఇక్కడ తయారు చేస్తారు.

జిల్లాలో చిరుధాన్యాల సాగు ఇలా..

సాలూరు మండలంలో అత్యధికంగా 2,092 ఎకరాల్లో, పాచిపెంట మండలంలో 1358 ఎకరాల్లో, గుమ్మలక్ష్మీపురం మండలంలో 369 ఎకరాల్లో, కురుపాం మండలంలో 50 ఎకరాల్లో, కొమరాడ మండలంలో 273 ఎకరాల్లో, పార్వతీపురం మండలంలో 44 ఎకరాల్లో, సీతంపేట మండలంలో 83 ఎకరాల్లో చిరుధాన్యాలు సాగు చేస్తున్నారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంలో భాగంగా చిరుధాన్యాలు సాగు చేసేలా రైతులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. అధిక దిగుబడులు ఇచ్చే విత్తనాలను రైతులకు అందజేస్తూ, చిరుధాన్యాల ప్రాధాన్యతను వివరిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఏడాదిన్నర లోపే అందుబాటులోకి..

ఈ యూనిట్లను ఏడాదిన్నర లోపే అందుబాటులోకి తీసుకురానున్నారు. ఒక్కో యూనిట్‌లో పనిచేసేందుకు 200 మంది చొప్పున మొత్తం 400 మందికి నేరుగా ఉపాధి అవకాశం కలుగుతుంది. స్థానికులకే వీటిల్లో ఉద్యోగాలు ఇచ్చేలా ప్రభుత్వం చట్టం కూడా చేసింది. ఇప్పటికే యూనిట్ల నిర్మాణ పనులపై జిల్లా అధికార యంత్రాంగం, ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించింది.

జిల్లాలో చిరుధాన్యాల సాగు ఇలా..		
పంట	సాగు విస్తీర్ణం	పండిస్తున్న రైతులు
చోడి	3116	2713
కొర్రలు	375	391
సామలు	551	371
జొన్నలు	241	113
గంటెలు	86	52
మొత్తం	4,269	3,640

మా గ్రామానికి ప్రత్యేక గుర్తింపు..



మా గ్రామానికి ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపును తీసుకు వచ్చింది. గిరిజన, వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన పాలకొండ సమీపంలోని అట్టలి గ్రామంలో ఈ తరహా ప్రాజెక్టు ఏర్పాటు కానుండడంతో ఉపాధి అవకాశాలు మెరుగుకానున్నాయి. గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహరిస్తుండడం శుభపరిణామం.

– కె.సంధ్యారాణి, సర్పంచ్, అట్టలి.

చిరుధాన్యాల సాగుపై ఆసక్తి..



వ్యవసాయాధారిత జిల్లా అయిన పార్వతీపురం మన్యం జిల్లాలో గిరిజన ప్రాంతం అధికంగా ఉండడంతో ఇక్కడి గిరిజనులంతా చిరుధాన్యాల సాగుపై ఆసక్తి ఎక్కువగా కనబరుస్తున్నారు. ఈ నేపథ్యంలో వీరికి ఇక్కడ నెలకొల్పే ఈ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా అధిక ప్రయోజనం చేకూరనుంది. చిరుధాన్యాలు సాగు చేసే రైతులకు లాభాలు వచ్చే రోజులు దగ్గరలోనే ఉన్నాయని భావిస్తున్నా.

– వై.సత్యంనాయుడు, డీఆర్‌డీఏ పీడీ, పార్వతీపురం మన్యం జిల్లా.

ఎన్నికల పనులు పూర్తిచేయండి

• కలెక్టర్ నాగలక్ష్మి



మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి, జేసీ కార్తీక్

విజయనగరం అర్బన్: ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసిన లోపలే పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పనులన్నీ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత ఎన్నికల శిక్షణ, నిర్వహణకు సంబంధించిన కార్యక్రమాలకే సమయం సరిపోతుందన్నారు. ఎన్నికల సన్నద్ధతపై నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పోలింగ్ స్టేషన్ల మార్పు, భవనాల మార్పులు ఏమైనా ఉంటే ఈ నెలాఖరులోగా ప్రతిపాదనలు పంపాలన్నారు. ఎన్నికలకు అవసరమైన మేన్‌పవర్, వాహనాల అవసరత, పోలింగ్ స్టేషన్లలో ఇంటర్నెట్ కనెక్షన్ తదితర అవసరాలను రిటర్నింగ్ అధికారులు ముందుగానే చూసుకోవాలన్నారు. పోలింగ్ స్టేషన్లలో కనీస అవసరాలను తనిఖీ చేయాలని, లేదంటే వెంటనే ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. విద్యుత్ కనెక్షన్, లైట్లు, ఫ్యాన్‌లు, రాంపులు, తాగునీరు, టాయిలెట్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. పోలింగ్ స్టేషన్లు అన్నీ గ్రౌండ్ ఫ్లోర్‌లోనే తప్పక ఉండేలా చూడాలన్నారు. ఆర్‌ఓలు చెక్ లిస్టు పెట్టుకొని అవసరమగు ఏర్పాట్లన్నింటినీ ముందే చూసుకోవాలన్నారు. అన్నిటికంటే ముఖ్యంగా సవరణ కోసం వచ్చిన ఫారాల డిస్పోజల్ 6, 8పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇంకను డిస్పోజ్ చేయవలసిన ఫారాలు 2 వేలు వరకు ఉన్నాయని, దరఖాస్తు అందిన వారం లోగానే డిస్పోజ్ చేయాలని ఆదేశించారు. సమావేశంలో జేసీ కార్తీక్, డీఆర్‌ఓ ఎస్.డి.అనిత, 7 నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, ఎస్‌ఐసీ అధికారులు, ఎన్నికల డీటీలు తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా ఆంధ్రా-కేరళ క్రికెట్ మ్యాచ్

విజయనగరం: డెంకాడ మండలంలోని చింతలవలస దగ్గరున్న డాక్టర్ పీవీజీ రాజు ఏసీఏ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆవరణలోని మైదానంలో ఆంధ్రా-కేరళ జట్ల మధ్య జరుగుతున్న రంజీ క్రికెట్ మ్యాచ్ హోరాహోరీగా కొనసాగుతోంది. మ్యాచ్ రెండో రోజు అయిన శనివారం ఆంధ్రా జట్టు 89.3 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 260 పరుగుల ఓవర్ నైట్ స్కోర్ వద్ద మొదటి ఇన్నింగ్స్ బ్యాటింగ్‌ను తిరిగి ప్రారంభించి, 96.4 ఓవర్లలో 272 పరుగుల వద్ద ఆలౌటైంది. మహీప్‌కుమార్ 81 పరుగులు, కెప్టెన్ రిక్కీ బుయ్ 87 పరుగులు, కరణ్ షిండే 43 పరుగులతో రాణించారు. కేరళ బౌలర్లలో బిశాల్ తంపి 4 వికెట్లు తీశాడు. మొదటి ఇన్నింగ్స్ బ్యాటింగ్ ప్రారంభించిన కేరళ జట్టు రెండో రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్లు నష్టపోయి 258 పరుగులు చేసింది. రోషన్ 61 పరుగులు, కృష్ణప్రసాద్ 43 పరుగులతో రాణించగా, కెప్టెన్ సచిన్‌బెబి 87 పరుగులు, అక్షయ్‌చంద్ర 57 పరుగులతో క్రీజులో ఉన్నారు. ఆంధ్రా బౌలర్లలో పి.వి.ఎస్.ఎన్.రాజు, జి.మనీష్, షోయబ్ మహ్మద్‌ఖాన్ చెరో వికెట్ దక్కించుకున్నారు.

మార్చి 3 నుంచి బాలల సినీ ఉత్సవం

• బాలల సినీ ఉత్సవం కమిటీ చైర్మన్ నారాయణం శ్రీనివాస్



మీడియాతో మాట్లాడుతున్న నారాయణం శ్రీనివాస్

విజయనగరం రూరల్: నగరంలో మార్చి 3వ తేదీ నుంచి బాలల సినీ ఉత్సవం నిర్వహిస్తున్నట్లు బాలల సినీ ఉత్సవం కమిటీ చైర్మన్, ఎన్‌సీఎస్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు నారాయణం శ్రీనివాస్ తెలిపారు. స్థానిక ఎన్‌సీఎస్ ఐనాక్స్ కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మార్చి 15వ తేదీ వరకు కామెడీస్ ఆఫ్ చార్లీచాప్లిన్ అనే పేరుతో ఈ ఉత్సవం నిర్వహించనున్నామన్నారు. రోటరీ క్లబ్ ఫోర్ట్, విజయనగరం ఫిలిం సొసైటీ, ఎన్‌సీఎస్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా ఈ ఉత్సవాన్ని నిర్వహించనున్నాయన్నారు. ఉత్సవ కమిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా మండా రవి, కో-చైర్మన్లుగా నారాయణం నిత్య, దవళ వెంకటరావులు వ్యవహరించనున్నారన్నారు. అనంతరం ఉత్సవ ఆహ్వాన ప్రతులను ఆవిష్కరించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

శృంగవరపుకోట: మండలంలోని సీతారాంపురం గ్రామం వద్ద శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎస్.కోటకు చెందిన రాంబాబు అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల కథనం మేరకు విజయనగరం నుంచి శృంగవరపుకోటకు రాంబాబు తన బైక్‌పై వస్తుండగా సరిగ్గా సీతారాంపురం మలుపు వద్ద అతడి వాహనం అదుపు తప్పి, పడిపోయింది. ఈ ప్రమాదంలో అతడి తలకు తీవ్రమైన గాయమైంది. స్థానికుల సహకారంతో 108 అంబులెన్స్‌లో ఎస్.కోట ప్రభుత్వ ఆస్పత్రికి క్షతగాత్రుడిని తరలించి, వైద్యసేవలు అందించారు.

వేర్వేరు దుర్ఘటనల్లో నలుగురి మృతి

జిల్లాలో వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు వ్యక్తులు మృతి చెందారు. అప్పులబాధ తాళలేక ఒకరు, గుండెపోటుతో మరొకరు, రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మరణించగా, బాధిత గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. వివరాలిలా ఉన్నాయి..

గుర్తు తెలియని వాహనం ఢీకొని..



బొండపల్లి: బంగారప్పడును ఆస్పత్రికి తరలిస్తున్న దృశ్యం

బొండపల్లి: గుర్తు తెలియని వాహనం ఢీకొని మండల కేంద్రానికి చెందిన కోల్లి బంగారప్పడు(54) మృతి చెందాడు. ఈ దుర్ఘటన మండల కేంద్రం పరిధిలోని 26వ నంబరు జాతీయ రహదారిపై శనివారం జరిగింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. ఎస్‌ఐ లక్ష్మణరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. బొండపల్లి మండల కేంద్రంలోని యాతపేటకు చెందిన బంగారప్పడు వృత్తిరీత్యా కల్లుగీత కార్మికుడు కాగా ఎప్పటిలాగే కల్లు గీసేందుకు రహదారి మీదుగా వెళ్తుండగా, గుర్తు తెలియని ద్విచక్ర వాహనం ఆయనను బలంగా ఢీకొట్టింది. దీంతో అతడు తీవ్రగాయాలపాలై, అక్కడికక్కడే స్పృహ కోల్పోయి పడిపోయాడు. స్థానికుల సహాయంతో విజయనగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి అతడిని తరలించి, వైద్యసేవలు అందించగా, అక్కడే చికిత్స పొందుతూ మరణించారు. మృతుడికి భార్య పైడమ్మ, కొడుకు శ్రీను ఉన్నారు. ఈ దుర్ఘటనకు కారణమైన వారిని వెంటనే గుర్తించి, కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం నాయకులు అప్పారావు పోలీసులను కోరారు.

అప్పుల బాధ తాళలేక..



బొబ్బిలి: మహేష్(ఫైల్)

బొబ్బిలి: అప్పుల బాధ తాళలేక బొండాడ మహేష్(34) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాద ఘటన మండలంలోని దిబ్బగుడివలస గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. ఉపాధి రీత్యా కుటుంబంతో సహా విశాఖపట్నానికి వెళ్లిన మహేష్ అక్కడ ఓ అపార్ట్‌మెంట్ వద్ద వాచ్‌మన్‌గా పనిచేస్తూనే అక్కడి అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్న వారి బట్టలు ఇస్త్రీ చేస్తూ ఉండేవాడు. ఆ వచ్చే డబ్బులతో కుటుంబాన్ని పోషించుకునేవాడు. అయితే ఊరిలో కొత్త ఇంటి నిర్మాణానికి మహేష్ కొంత డబ్బు అప్పు చేశాడు. కొంత బంగారాన్ని బ్యాంకులో పద్దుపెట్టాడు. అప్పు తీర్చాలని బ్యాంకు నుంచి ఇటీవల నోటీసులు రావడంతో అప్పు తీర్చలేక.. మనస్తాపానికి గురై, ఇంట్లోనే ఉరివేసుకుని చనిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎస్‌ఐ చదలవాడ సత్యనారాయణ హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని, పోస్టుమార్టం నిమిత్తం స్థానిక సీహెచ్‌సీకి మృతదేహం తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.


అడ్డొస్తున్న వారిని తప్పించబోయి..



గజపతినగరం రూరల్: రమణ(ఫైల్)

గజపతినగరం రూరల్: మండలంలోని కొనిశ గ్రామ కూడలి వద్ద బైక్ అదుపు తప్పడంతో జరిగిన ప్రమాదంలో చనపతి రమణ(23) అనే యువకుడు దుర్మరణం చెందాడు. మండలంలోని పురిటిపెంట గ్రామానికి చెందిన ఇతడు శనివారం తెల్లవారుజామున తన ద్విచక్ర వాహనంపై కొనిశ గ్రామం వెళ్లి, వస్తుండగా అడ్డుగా వచ్చిన ఇద్దరు వ్యక్తులను తప్పించబోయి అతడి బైక్ అదుపుతప్పి, ఎదురుగా ఉన్న విద్యుత్‌స్తంభాన్ని ఢీకొట్టింది. దీంతో తీవ్రగాయాలపాలైన అతడిని వైద్యసేవల నిమిత్తం గజపతినగరం ఏరియా ఆస్పత్రికి తరలించగా, అప్పటికే అతడు చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. పోస్టుమార్టం కోసం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రికి మృతదేహం తరలించారు. బాధిత బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ మహేష్ తెలిపారు.

గుండెపోటుతో విద్యార్థి..



మక్కువ: అశోక్(ఫైల్)

మక్కువ: మండలంలోని ఎర్రసామంతవలస గ్రామ ఆశ్రమ పాఠశాల విద్యార్థి సీదరపు అశోక్(15) శనివారం గుండెపోటుతో మృతిచెందాడు. ప్రిన్సిపాల్ పుష్పనాథం తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. సాలూరు మండలంలోని కారాడవలస గ్రామానికి చెందిన అశోక్ ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. శుక్రవారం ఉదయం అతడికి ఒంట్లో బాగాలేకపోవడంతో శంబర పీహెచ్‌సీకి సిబ్బంది తీసుకువెళ్లారు. అక్కడ జరిపిన పరీక్షల్లో హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉండడంతో పాటు బీపీ కూడా తక్కువగా ఉన్నట్లు వైద్యులు గుర్తించి, అవసరమైన మందులు ఇచ్చి, పంపించారు. సదరు విద్యార్థి సాయంత్రం వాలీబాల్ కూడా ఆడాడని, రాత్రి భోజనం చేసిన తర్వాత ఆయాసం రావడంతో మళ్లీ 108 అంబులెన్స్‌లో పార్వతీపురం ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతుండగా శనివారం తెల్లవారుజామున గుండెపోటుకు గురై, చనిపోయినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. కుమారుడి మృతి విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు సోమయ్య, రాములమ్మలు కన్నీరుమున్నీరై విలపించారు. విద్యార్థి మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకుడు హరికృష్ణ డిమాండ్ చేశారు. డీఈవో స్పందించి, విద్యార్థి మృతికి గల కారణాలపై ఆరాతీయాలన్నారు.

పోగొట్టుకున్న ఫోన్లు అందజేత



బాధితుడికి ఫోన్ అందజేస్తున్న సైబర్ సెల్ సీఐ విజయకుమార్

విజయనగరం క్రైమ్: జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పలువురు పోగొట్టుకున్న మొబైల్‌ఫోన్లను స్థానిక సైబర్‌క్రైమ్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా విజయనగరం సోషల్ మీడియా సైబర్ సెల్ సీఐ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఫోన్లు పోయినట్లు బాధితులు చేసిన ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేసి, ట్రేస్ చేయగా 30 ఫోన్లు గుర్తించి, పట్టుకున్నామన్నారు. ఫిర్యాదు చేసిన వారం రోజుల్లోనే ఫోన్లు పట్టుకుని, ఇవ్వడంతో బాధితులంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో సైబర్ సెల్ ఎస్‌ఐలు ప్రశాంత్‌కుమార్, నజీమా బేగం, కానిస్టేబుళ్లు వాసుదేవ్, శ్రీనివాసరావు, రాజేష్, నాగమణి, శిరీషా తదితరులు పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

REAL ESTATE

■ విజయనగరం & విశాఖపట్నంలలో వుడా & రేరా అప్రూవల్ స్థలాలు మరియు అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ అతి తక్కువ రేట్లలో కలవు. సంప్రదించండి : 98660 81082, 90009 06433 [V-797129]

PLOT FOR SALE

■ గజం 4999/- మాత్రమే, విజయనగరం - గజపతినగరం (NH-43) హైవేకి దగ్గరలో రిసార్ట్ & కన్వర్షన్ ఉన్న స్థలములు అన్ని రకాల సదుపాయంతో కలవు. 8074200925 [S- 1192437]

■ వాసవి లే అవుట్ విజయనగరం నందు 220 Sq.yds అప్రూవ్ లే అవుట్ సైట్, డైరెక్ట్ రిజిస్ట్రేషన్ కేవలం 22 లక్షలు మాత్రమే. సంప్ర : 92466 24248 [V- 797182]

■ Rusikonda - Bheemili Beach Road Nr. Kapuluppada - Chepaluppada 500-1000 Sqyds. Per Syd Rs. 13,000/-, VUDA Plot 200 Sqyds @ Rs.20,000. Ph : 88229 09999 [V- 3620]

HOUSE FOR SALE

■ Fully furnished 2BHK, 2nd Floor, Lift, Car Parking Available. Opp: RTC Complex. అమ్మకమునకు కలదు. Cell: 8790950835. [S-1260542]

■ పెందుర్తి జుత్తాడ & అక్కిరెడ్డిపాలెంలో G+3 (గ్రూప్ హౌస్) N/F, 1200 Sft 30 ఫీట్‌రోడ్ కార్ పార్కింగ్ సి.సి.కెమెరాలు బ్యాంక్‌లోన్ సదుపాయం NH-16 దగ్గరలో. ఫోన్ : 98493 47651, 85229 04114 [V-797170]

LAND FOR DEVELOPMENT

■ గజపతినగరం (VZM) NH-43 హైవేకు 100 మీటర్లు దూరంలో 71 సెంట్లు ఇండ్ల స్థలం డెవలప్‌మెంట్‌కు ఇవ్వబడును. సంప్రదించండి : 83176 43885 [V-797161]

TO-LET

■ గజపతినగరం హైవేలో ఆనుకొని నూతనంగా నిర్మిస్తున్న 50x130 బిల్డింగ్ ఆఫీస్‌లకు, షాపింగ్ కాంప్లెక్స్‌లకు, బ్యాంకులకు అద్దెకు కావాల్సినవారు సంప్రదించండి. సెల్ : 9440196716. [S-1260543]

WANTED SITES

■ Wanted Sites : 200 to 300 Sqyds Site for Development Basis or OutRate at Vizianagaram. Contact : 92466 24248 [V-797185]

HEALTH CARE

■ డా॥ నిర్మల వంగపండు MD-Gen, Med (DM-Neuro) Jimper మెదడు, నరములు, వెన్నెముక వ్యాధి నిపుణులు. ఆదివారం నుండి శుక్రవారం వరకు 9am to 6pm చూసెదరు. నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్, VZM. Appointment : 63054 71147 [V- 1791]

BUSINESS OFFER

■ అన్ని నగరాలు, జిల్లాలు, మండలాలు వారీగా మీ ఆఫీసు/ఇంటి వద్దే 'ఈ-కామర్స్ బిజినెస్ సెంటర్స్' నిర్వహించగల నైపుణ్యత, ఆర్థిక స్తోమత గల స్త్రీ/పు. 'బిజినెస్ అసోసియేట్స్' కావలెను! ప్రతినెల ఫిక్స్ & అన్ లిమిటెడ్ సంపాదన పొందండి. ఫోన్: 7981283606 / 7013208996 [H-801481]

జ్యోతిష్యం

■ శ్రీ గాయత్రీదేవి జ్యోతిష్య పీఠం: S.V. శాస్త్రి గారు గత 20 సం॥గా VZM లో స్థిరపడి ఉన్నారు. మీ బొటన వేలు, హస్త రేఖలు, జాతక చక్రం చూసి సంపూర్ణ జ్యోతిష్యం చెప్పబడును. వివాహం, సంతానం, ఆరోగ్యం, స్త్రీ, పురుషులకు ఎటువంటి సమస్యలకైనా శాశ్వత పరిష్కారం చేయబడును. భాష్యం స్కూల్ ఎదురుగా, విజయనగరం. సెల్: 97017 78711. [V-1799]

WANTED

■ విజయనగరం సమీపంలో గల ఒక ఆటోమొబైల్ అనుబంధ సంస్థలో పనిచేయుటకు మోటారు సైకిల్ మెకానిక్ మరియు కంప్యూటర్ నాలెడ్జి గల ఆఫీసు Staff కావలెను. కాంటాక్ట్ నెంబరు 9502266999. [S-1260320]

■ శ్రీకాకుళం జిల్లా, బూర్జ మండలం, కొల్లివలస వద్ద శ్రీభాగ్యలక్ష్మి రియల్ ఎస్టేట్ వారి ప్లాట్స్ వేయబడినవి. మార్కెటింగ్ చేయుటకు ఏజెంట్లు కావలెను. సెల్: 8328502425, 9133277727. [S-1260583]

■ బాలాజీ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ.జీ: 15-21 వేలు, ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 63010 53690, 92814 52843 [B-1239062]

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, బోస్ట్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1255218]

■ బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు డాక్యుమెంట్ కలెక్షన్ మేనేజర్స్, ప్రాసెసింగ్ మేనేజర్స్, బ్రాంచ్ మేనేజర్స్, టెలికాలర్స్, రిసప్షనిస్ట్, రిక్రూట్‌మెంట్ మేనేజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ M/F కావలెను. వయస్సు : 23 సం॥లు లోపు, జీతం : 20K to 30K, భోజనం వసతి కలదు. ఫోన్ : 70956 48206 [V- 786713]

■ గుంటూరు వద్ద అడ్వకేట్ ఆఫీసులో ఉండి పని చేయుటకు అనుభవమున్న డ్రైవరు మరియు జూనియర్ లాయరు కావలెను. రూము సౌకర్యం+జీతం 20-25వేలు ✆ 8106719134 / 9346928964 [G-781749]

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్. మీ పేరు, అడ్రస్ కాల్/వాట్సప్ చేయగలరు. 9030675274. [M-1233795]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1167528]

■ 18-50 సం॥ మహిళలు/పురుషులు మా కంపెనీ కొరకు అర్జెంట్‌గా కావలెను. డైరెక్ట్ జాబ్ (ఏజెంట్లకు 5000/- కమీషన్) ఫ్రీ రూం+భోజనం+ జీతం : 25000/-. Ph: 8886733008 [HA-10851]

■ Urgent Requirement ITI / Diploma Mechanical or Electrical Freshers or Experienced Need only Pharma Experience Preferred, Ph: 7659089379 [H-787890]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీ : 18K. Ph: 9160900024, 9640400073 [HA-1223]

■ కష్టలెస్ట్ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు / పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ: 15000-40000, ఫ్రీ రూమ్ + భోజనం, HYD. ఫోన్: 9391753908. [HA-1240]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-801571]

■ సత్యం హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ / పురుషులు / నర్సులు కావలెను. జీతం: 18000/- నుండి 20000/- వరకు ఇవ్వబడును. HYD. ఫోన్: 8019117633, 6302532832. [HA-1245]

■ ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ప్రోగ్రామ్ నందు, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ స్కూల్స్‌లో, విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల్లో కంప్యూటర్ ఫ్యాకల్టీ & కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. సెల్ : 93918 35409. [A-1701]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.